REGD. NO. A. 18 | విడిప్రతి 0-20 న. పై. | శుక్రవారం 22-2-63

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | [ సంచిక 8

# కౌన్సిల్ సభ్యత్వానికి పళ్ళంరాజుస్థానంలో మంతెన, ఏ. బి. రాజు ?

(మా హైదరాబాదువిలేఖరి)

శ్రీ పళ్ళంరాజుస్థానే కాంగ్రెసుఅభ్యర్థిగా కౌన్సిల్ ఉపఎన్నికకు పి. సి. సి. వారు నిర్ణయించిన అభ్యర్థి శ్రీ తోట రామస్వామిని తప్పించి, కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ సంజీవయ్యగారు ఆఖరిక్షణంలో మంతెన వెంకట్రాజును అభ్యర్థిగా ఖరారుచేయవచ్చుననుకుంటున్నారు. ఆయనకాకపోతే మరొకరు. మొత్తానికి పి. సి. సి. సిఫారసును త్రోసివేసి, తనఅధికారముద్రను మరొకరికి వేయడానికిమాత్రం శ్రీ సంజీవయ్యగారు కృతనిశ్చయులై వున్నారని తెలుస్తోంది. ఆయన అనుకుంటున్నదానికి తగినట్లుగానే, పరిషత్తుఅధ్యక్షుడు రామస్వామిని వారు నియమించడంవల్ల ఆయన పని మరీ సులభమైపోతుంది. కొత్తవారికి అవకాశం అనే సాకుతో స్వంతజిల్లావాడు, పైనా రెడ్డి వర్గీయుడు యే షంషేర్‌సింగ్‌నో, లేక కార్యదర్శి చంద్రికి గురుపాదులు వి. బి. రాజునో నియమించినా నియమించవచ్చునట.

—

# రాష్ట్రానికిశ్రీరఘురామయ్యా? సంజీవయ్యతోసంచారరహస్యంఇదేనా?

అసెంబ్లీ బడ్జెటు సమావేశం నేడే (మంగళవారం) ప్రారంభమైంది. ఈసారి సమావేశం అనేకవిషయాల ప్రాధాన్యం సహించనున్నది. ఒకవంక దేశంలో ఆర్థిక సంక్షోభం, దానికితోడు దేశరక్షణకోసం పన్నులభారం అత్యధికంగా పెంచుకోవలసిన అవసరం, మరోవంక బంగారం నిబంధనలు, ధరలు పెరుగుదల ఇత్యాది సంకటస్థితిలో జరుగుతున్న యీ అసెంబ్లీ సమావేశం కాంగ్రెసువాదులకు మరో విధంగాకూడా ప్రాధాన్యం కాబోతున్నదంటారు.



శ్రీ సంజీవయ్యగారిని మందిచేసుకుని, అర్థిక బలంతో రాష్ట్ర ముఖ్యమంత్రిగా రావాలని రక్షణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ రఘురామయ్యగారు రహస్య ప్రయత్నాలు ప్రారంభించినట్లు యిక్కడి రాజకీయవర్గాలలో గొప్ప సంచలనం బయలుదేరింది. మాజీ మంత్రివర్గీయులు మూర్తిత్రయంలో అల్లూరి, సంజీవయ్యగారలకు కానపుడు న్యాయతః నాయకత్వం తనకే రావాలని శ్రీ రఘురామయ్యగారి నమ్మకలు! ఈ రహస్య ఆలోచనతోనే ఆయనగారు గుంటూరు, కృష్ణాజిల్లాలలో సంజీవయ్యతో పాటు పర్యటించారట. వచ్చేనెలలో ఉభయ గోదావరిజిల్లాలలోగూడా ఇట్లే పర్యటనకు వారు రానున్నారట.

మాజీ మంత్రివర్గీయులలో శ్రీ రఘురామయ్య నాయకత్వం రాష్ట్రానికి చాలదని భావించేవారు లేకపోలేదు. ముఖ్యంగా పిడతల రంగారెడ్డి, బసిరెడ్డి ప్రభృతులు యీ మాటను గట్టిగా అనేవారే. గతపోతే పట్టాభిరామారావుగారు, మనసులో యేమి వుంచుకున్నారోగాని, యీ జీవల కమ్మటూళ్ళలో పర్యటించి వెళ్ళారు గుట్టుగా. తెలంగాణాకు సంబంధించినంతవరకు రఘురామయ్య కావాలనుకునేవారు చాలా తక్కువే. అయినా ప్రయత్నలోపం వుండదట.

తమ బలమంటూ 30, 40 కంటే యెక్కువ వుండదని మాజీమంత్రివర్గీయులకు తెలుసు. మంత్రివర్గీయులలో గండివడి, పైపై పురుగు కొట్టుకవస్తేతప్ప, అసలు పీకముకు బలసం వుండదనేది అందరూ యెరిగినదే.

ఢిల్లీ నాయకులు యిక్కడి నాయకత్వంలో మార్పును అభిలషిస్తున్నారనే వదంతులను గాలిలోకి బాగా వదిలారు. ఆ విధంగా అనిశ్చితస్థితి యేర్పడితే, చేతికందినవారినల్లా బుట్టలో వేసుకోవచ్చునని వారి తాపత్రయం. కాని మన అసెంబ్లీ సభ్యులు యీ రాజకీయ నాటక కర్తలకు మించిన సూత్రధారులు. అంతా తేలేదాకా, అన్ని గడపలంటెక్కి దిగే చతురులు మన కాంగ్రెస్ అసెంబ్లీ సభ్యులలో వేలవురున్నారు. అందువల్ల యెవరు,

—తరువాయి 7-వ పేజీలో

# కాంగ్రెస్ పిట్టలపోరును స్వతంత్రపిల్లి తీర్చింది!
## శ్రీకాకుళం ఎన్నిక: అధికారఅభ్యర్థికి వ్యతిరేకంగా 14 ఓట్లు?

మా హైదరాబాద్ విలేఖరి

కాంగ్రెసులో ఉన్న, ఉన్నపోతున్నమా ఆరోపణాకారోపణలు ఎక్కువౌతున్నాయి. చైనావాడి పుణ్యమాఅంటూ దేశంలో అత్యయికస్థితి నెలకొన్నా, కాంగ్రెస్ వాదులు మాత్రం తమగ్రూపు కమ్ములాటలు మానేట్టులేరు.

శ్రీకాకుళం జిల్లాపరిషత్తు అధ్యక్ష ఎన్నికలో కాంగ్రెసు పరాజయం, కేవలం

## ఉపాధ్యక్షత— స్వతంత్రునికి దొరుకుతుందో, అదిలాబాద్‌వలెజరుగుతుందో!

యాదృచ్ఛికం అనుకోడానికి వీలులేదు. అక్కడి కాంగ్రెస్ వాదులలో నిండి నిబిడీకృతమైవున్న స్వార్థపరాయణత్వం, పదవీవ్యామోహాల ఫలితంగానే అధికార కాంగ్రెస్ అభ్యర్థి పరాభవం జరిగింది.

అధికార పార్టీలో 36 మంది సభ్యులున్నారు. కాని అధికార అభ్యర్థికి 27 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెసు ఆదేశాలను ధిక్కరించి, యెదురుతిరిగిన కృష్ణమూర్తి నాయుడుకు 28 ఓట్లు వచ్చాయి. స్థూలంగా, యీ ఫలితాన్ని బట్టిచూస్తే కాంగ్రెస్ వాదులే 9 మందికి తక్కువలేకుండా, అధికారపార్టీ మకాంలో వున్నట్లేవుంటూ, రహస్యంగా ఓటును మాత్రం తిరుగుబాటు అభ్యర్థికి వేసినట్లు తేలుతుంది. తిరుగుబాటు అభ్యర్థికి యిలా పైకి కన్పించే 9 మంది మాత్రమే గాక, మరో యిద్దరుగురైనా తోడైవుంటారని పి. సి. సి వర్గాల అనుమానం. దీనికి కారణం లేకపోలేదు. పరిషత్తులోని ముగ్గురు కమ్యూనిస్టులు, యిద్దరు యిండిపెండెంట్లు అధికారపార్టీ అభ్యర్థి పాపారావుకు అనుకూలంగా ఓటు వేసినట్లు గట్టి నమ్మిక. అంటే మందిగానే కనిపిస్తా, ప్రవేశ కాంగ్రెస్ అభ్యర్థికి పోటీ పెట్టిన కాంగ్రెస్ వాదులు 14 గురు అని తేలినట్లే. అయితే వారెవరో తేల్చడంమాత్రం "బ్రహ్మాతరం" గూడ కాదుగదా! పార్టీ కట్టుబాట్లు త్రెంచుకున్నప్పుడు రహస్యబ్యాలెట్ తెచ్చేప్రమాదమేమిటో తెలుసుకోడానికి యిదొక నిదర్శనం.

ఎదురుతిరిగి అభ్యర్థిగా నిలచిన శ్రీ కృష్ణమూర్తినాయుడు, తెగించి ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన శ్రీ కొక్కం వారి దగ్గర బంధువు అప్పారావుదొరగారలకు మాత్రం క్రమశిక్షణకు గురికావడం తథ్యం. అది ఎటుదిరిగి తప్పదని తెలిసియే యీ సాహసానికి వారు తయారయ్యారు. కావలసింది పరిషత్తు అధ్యక్షపదవిగాని, కాంగ్రెస్ క్రమశిక్షణ కాదుగదా!

అధికార పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి ఎదురుతిరిగిన శ్రీ కృష్ణమూర్తి నాయుడు మాజీమంత్రి వర్గీయుడని కాంగ్రెస్‌లోని ఒకవర్గంవారు లోలోన మురిసిపోవచ్చునేమో! కాని ఆయన స్వతంత్రులదృష్ట్యా చేతిలోనివాడుగా ఉండకతప్పదు. పరిషత్తులోని 17 మంది స్వతంత్రులు ఒక్కటిగా ఆయనను అంతగావుండి గెలిపించారు. లేకుంటే సెకండరుబాడా దొరకని స్థితియే.

అవిధంగా శ్రీకాకుళం కాంగ్రెసు పిట్టల పోరును స్వతంత్రపిల్లి తీర్చినంతపని అయింది. ఇక కృష్ణమూర్తినాయుడుగారు ఖాళీచేసే ఉపాధ్యక్షపదవి స్వతంత్రుడికే దొరుకుతుందో లేక అదిలాబాదు పరిషత్తు ఎన్నికతంతువలెజారుమారై అంతా మొద

—తరువాయి 7 వ పేజీలో

రక్షణకు
అప్పునివ్వండి
రక్షణ డిపాజిటు
పత్రాలలో
మదుపు పెట్టండి

## టెండర్లు
అపబడినవి.

* * * *

నెల్లూరు మూలాపేట శ్రీ వేణుగోపాలస్వామివారి తాలూకు సత్రం కట్టుటకు టెండర్లు ప్రస్తుతం శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవము సమీపించు చున్నందున నిలుపుదల చేయడమైనది.

—ఆనం వెంకటరెడ్డి,
మేనేజింగ్‌ట్రస్టీ.

